11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 125 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : బాపట్ల | శనివారం 10 జనవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE 125 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : BAPATLA | SAT 10 JANUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur






CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటనకర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 125 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ ) ప్రచురణ : బాపట్ల శనివారం 10 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE 125 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA SAT 10 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## హిమాచల్ ప్రదేశ్ లో ఘోర బస్సు ప్రమాదం...

# 12 మంది మృతి

- హిమాచల్ ప్రదేశ్‌లో 200 మీటర్ల లోతైన లోయలో పడిన ప్రైవేట్ బస్సు
- ప్రమాదంలో 12 మంది మృతి, 33 మందికి గాయాలు
- పొగమంచు కారణంగానే ప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా
- ఘటనపై విచారణకు ఆదేశించిన హిమాచల్ ప్రభుత్వం

పెన్ పవర్ డెస్క్:హిమాచల్ ప్రదేశ్‌లో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సిర్మౌర్ జిల్లాలో ప్రయాణికులతో వెళుతున్న ఓ ప్రైవేట్ బస్సు అదుపుతప్పి సుమారు 200 మీటర్ల లోతైన లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 33 మంది గాయపడ్డారు.వివరాల్లోకి వెళితే.. సిమ్లా నుంచి కుప్వీకి వెళుతున్న ఈ బస్సులో మొత్తం 45 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరంతా 'పోష్' పండుగ సందర్భంగా తమ స్వగ్రామాలకు తిరిగి వెళుతున్నారు. హరిపుర్‌ధార్ మార్కెట్‌కు

వివరాలు 7లో..



## టీటీడీని అభినందించిన

# సీఎం చంద్రబాబు

- వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై టీటీడీకి సీఎం చంద్రబాబు ప్రశంసలు
- డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు ఉత్తర ద్వార దర్శనం
- మొత్తం 7.83 లక్షల మంది భక్తులకు దర్శన భాగ్యం
- దర్శించుకున్న వారిలో 97 శాతం సామాన్య భక్తులేనని చంద్రబాబు వెల్లడి
- తిరుమల పవిత్రతను కాపాడాలని భక్తులకు సీఎం విజ్ఞప్తి




పెన్ పవర్ డెస్క్:తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించినందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ), జిల్లా యంత్రాంగాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే ఉత్తర ద్వార దర్శనం కోసం చేసిన ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని ఆయన ప్రశంసించారు.డిసెంబర్ 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు కల్పించిన ఉత్తర ద్వార దర్శనంలో మొత్తం 7.83 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని సీఎం తెలిపారు.

వివరాలు 7లో..

## ఉక్రెయిన్ పై అత్యాధునిక క్షిపణి ప్రయోగించిన రష్యా...

### పుతిన్ నివాసంపై దాడికి ప్రతీకారం



- ఉక్రెయిన్ పై మిస్సైళ్లు, డ్రోన్లతో విరుచుకుపడ్డ రష్యా
- ధ్వని వేగం కంటే 10 రెట్లు వేగంగా ప్రయాణించే క్షిపణిని ప్రయోగించిన రష్యా
- దీన్ని అడ్డుకునే ఆయుధాలు లేవని ప్రకటించిన రష్యా

పెన్ పవర్ డెస్క్:రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరింత ఉద్రిక్త స్థాయికి చేరుకుంది. గత రాత్రి పశ్చిమ లివివ్ పై రష్యా భారీ దాడులు చేసింది. ఇందులో అత్యాధునిక ఒరెష్నిక్ బాలిస్టిక్

వివరాలు 7లో..



# మన భూములపై ఆయన ఫొటో ఏంటి?

## రాయవరంలో సీఎం చంద్రబాబు ఫైర్

- తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో సీఎం చంద్రబాబు పర్యటన
- రాజముద్రతో కూడిన 'మీ భూమి - మీ హక్కు' పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ ప్రారంభం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భూములు కాజేసేందుకు గత ప్రభుత్వం కుట్ర పన్నిందన్న చంద్రబాబు
- వివాదాస్పద చట్టాన్ని రద్దు చేస్తూనే రెండో సంతకం పెట్టానని వెల్లడి
- ఇకపై భూ రికార్డులను ట్యాంపర్ చేయకుండా బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో భద్రత




పెన్ పవర్ డెస్క్:గత ప్రభుత్వ అస్తవ్యస్త, వివాదాస్పద భూ విధానాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల భూములను కాజేసేందుకే ప్రమాదకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చారని, అందుకే తాను అధికారంలోకి వచ్చిన వెంటనే దానిని రద్దు చేస్తూ రెండో సంతకం పెట్టానని స్పష్టం చేశారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గంలోని రాయవరంలో 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొందరు రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేసి, వాటిపై ఉన్న క్యూఆర్ కోడ్, సాంకేతికతను స్వయంగా పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి ప్రజలను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. "మన పూర్వీకులు కష్టపడి సంపాదించిన, మన స్వార్జితమైన భూమిపై ఆయన (జగన్) ఫొటో ఏమిటి? సరిహద్దు రాళ్లపై ఆయన ముద్రలు వేయడమేంటి? అని గతంలోనే ప్రశ్నించాను. ఇది అహంకారానికి నిదర్శనం" అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకపోయుంటే, ల్యాండ్ టైటిలింగ్ చట్టం పేరుతో ప్రజల భూములన్నీ తమకు నచ్చిన వారికి కట్టబెట్టేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. "నిన్నామొన్న రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు చాలా ప్రమాదకరమైన ఆలోచన చేశారు.

వివరాలు 7లో..

## గుజరాత్‌లో వరుస భూప్రకంపనలు..

# గంటల వ్యవధిలో 12కు పైగా ప్రకంపనలు



- గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు ప్రకంపనలు
- రిక్టర్ స్కేలుపై తీవ్రత 2.6 నుంచి 3.8 మధ్య నమోదు
- భూమి కంపించడంతో ఇళ్లలో నుంచి బయటకు పరుగు తీసిన ప్రజలు

వివరాలు 7లో..

## సంక్రాంతి అంటే కోడిపందేలే కాదు.. తెలంగాణకు ఆంధ్రా ప్రేమను పంచండి

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- పిఠాపురంలో 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాల'ను ప్రారంభించిన పవన్
- తెలంగాణ సోదరులకు గోదావరి జిల్లాల ఆతిథ్యం రుచి చూపాలని పిలుపు
- చిన్న విషయాలను వైరల్ చేస్తున్నారని, వ్యవస్థను బలోపేతం చేయడానికే వచ్చానని స్పష్టీకరణ
- అధికారంతో సంబంధం లేకుండా చివరి శ్వాస వరకు పిఠాపురానికి సేవ చేస్తానని హామీ



పెన్ పవర్ డెస్క్:తెలంగాణకు ఆంధ్రా ప్రాంత ప్రేమను, ఆతిథ్యాన్ని తీసుకెళ్లాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో మూడు రోజుల పాటు జరగనున్న 'పీఠికాపుర

వివరాలు 7లో..

## రికార్డు స్థాయిలో వేడెక్కిన సముద్రాలు.. చరిత్రలో ఎన్నడూ లేనంతగా పెరిగిన ఉష్ణం

- 2025లో రికార్డు స్థాయిలో వేడెక్కిన ప్రపంచ మహాసముద్రాలు
- ఆధునిక రికార్డుల ప్రారంభం తర్వాత ఇదే అత్యధిక ఉష్ణమని వెల్లడి
- పెరిగిన వేడి కారణంగా తీవ్రమవుతున్న వరదలు, కరవులు
- భూతాపం పెరిగేకొద్దీ ఈ రికార్డులు కొనసాగుతాయని శాస్త్రవేత్తల హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:వాతావరణ మార్పుల తీవ్రతకు అద్దం పడుతూ ప్రపంచ మహాసముద్రాలు 2025లో రికార్డు స్థాయిలో వేడిని గ్రహించాయి. ఆధునిక పద్ధతుల్లో రికార్డులను నమోదు చేయడం ప్రారంభించినప్పటి నుంచి ఇదే అత్యధికమని శుక్రవారం విడుదలైన ఒక అంతర్జాతీయ అధ్యయనం వెల్లడించింది. 'అడ్వాన్సెస్ ఇన్ అట్మాస్ఫియరిక్ సైన్సెస్' అనే జర్నల్‌లో ప్రచురితమైన ఈ నివేదిక, సముద్ర గర్భంలో పెరిగిన ఉష్ణం పెను ప్రమాదాలకు సంకేతమని హెచ్చరించింది.ప్రపంచవ్యాప్తంగా 31 పరిశోధనా

వివరాలు 7లో..

## జగన్ బయటకు మృదువుగా కనిపిస్తాడు కానీ..!



- జగన్ లోపల చాలా కర్కశంగా ఉంటాడన్న ఆనం
- అన్నీ మంచి పనులే చేశానని చెప్పుకుంటున్నాడని ఎద్దేవా
- అమాయకుల జీవితాలను నాశనం చేశాడని మండిపాటు

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. జగన్ బయటకు మృదువుగా కనిపిస్తాడు కానీ లోపల మాత్రం కఠినంగా, కర్కశంగా ఉంటాడని ఆనం వ్యాఖ్యానించారు. సామాన్య ప్రజలు ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని తిరస్కరించడాన్ని చూసి, దానికి ప్రజలే తప్పు చేశారని

వివరాలు 7లో..

## జగన్ రాయలసీమ బిడ్డ కాదు... అభివృద్ధిని అడ్డుకునే క్యాన్సర్ గడ్డ

- రాయలసీమ ప్రాజెక్టులన్నీ టీడీపీ హయాంలోనే రూపుదిద్దుకున్నాయన్న బీటెక్ రవి
- పులివెందుల మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును జగన్ తన కమీషన్ల కోసం ఆపారని ఆరోపణ
- రిషికొండ ప్యాలెస్‌పై ఉన్న శ్రద్ధ భోగాపురం ఎయిర్‌పోర్టుపై లేదని ఎద్దేవా



వివరాలు 7లో..

## గాజాలో పాక్ సైన్యం వద్దు... నమ్మకం లేని దేశాలతో పనిచేయలేం

- గాజాలో శాంతి పరిరక్షణ దళంలో పాకిస్థాన్ పాత్రను తిరస్కరించిన ఇజ్రాయెల్
- నమ్మకం, దౌత్య సంబంధాలు లేని దేశాలతో కలిసి పనిచేయలేమని స్పష్టీకరణ
- హమాస్‌కు పాక్ ఉగ్రసంస్థలతో సంబంధాలున్నాయని ఇజ్రాయెల్ ఆరోపణ
- ముందు హమాస్‌ను పూర్తిగా నిర్మూలించాకే పునర్నిర్మాణం అంటున్న ఇజ్రాయెల్



పెన్ పవర్ డెస్క్:గాజాలో శాంతిని పర్యవేక్షించేందుకు ఉద్దేశించిన అంతర్జాతీయ బలగాల్లో పాకిస్థాన్ సైన్యాన్ని కూడా చేర్చాలన్న ప్రతిపాదనను ఇజ్రాయెల్ తీవ్రంగా వ్యతిరేకించింది. తాము విశ్వసించని, సరైన దౌత్య సంబంధాలు లేని దేశాలతో కలిసి పనిచేయలేమని స్పష్టం చేసింది. అమెరికా ప్రతిపాదించిన ఇంటర్నేషనల్ స్టెబిలైజేషన్ ఫోర్స్ లో

వివరాలు 7లో..

## విద్యార్థుల సందడితో మ్యాట్రిక్స్ ఒలింపియాడ్ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలు

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 09 :
చిలకలూరిపేట : పట్టణంలోని మ్యాట్రిక్స్ ఒలింపియాడ్ స్కూల్‌లో సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని సంక్రాంతి పండుగ విశిష్టతను ప్రతిబింబించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హరిదాసు, భోగి మంటలు, రంగవల్లులు, గోబెమ్మలు వంటి సంప్రదాయ అంశాలను ప్రదర్శించారు.కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ బి. రామిరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కె. సూర్య తేజ, డైరెక్టర్ హనుమంత రెడ్డి, ప్రిన్సిపాల్ ఏ. విజయరాణి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను అభినందించిన వారు, పండుగల ద్వారా పిల్లలలో సాంప్రదాయాల పట్ల అవగాహన, పరిరక్షణ భావన పెంపొందుతుందని పేర్కొన్నారు. సంస్థ తరపున పండుగ కార్యక్రమాలను నిర్వహించిన అధ్యాపక బృందాన్ని వారు అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# బాపట్ల నగరంలో ప్రజల సౌకర్యార్థం పెట్రోల్ బంక్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ స్థల పరిశీలన :

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 9
శుక్రవారం, బాపట్ల నగరంలోని పాత బస్టాండ్ వద్ద పెట్రోల్ బంక్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ వద్ద సర్వే నెంబర్ 636 లో గల 12.5 సెంట్లు ఖాళీ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఖాళీ స్థల ప్రాంతంను మ్యాప్ ద్వారా నగర సర్వేయర్ కలెక్టర్ కు వివరించారు. గతంలో ఈ ప్రాంతంలో పెట్రోల్ బంక్ ఉండేదని, ఆ పెట్రోల్ బంక్ రోడ్డు విస్తీర్ణలో తీసివేయడమైనదని, పెట్రోల్ బంక్ నిర్వాహకులకు ఇచ్చిన స్థల లీజుకాల పరిమితి కూడా పూర్తి అయిందని మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ కు వివరించారు. పెట్రోల్ బంక్ నిర్వహణకు సంబంధించి అన్ని పరిమితులు, అనుమతుల గురించి కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ను ఆరా తీశారు.



పెట్రోల్ బంక్ నిర్మాణానికి సంబంధించి ఆయా కంపెనీల నుండి అనుమతులు వచ్చాయని, పెట్రోల్ బంక్ కు స్థల కేటాయింపు కు అనుమతి కొరకు ప్రతిపాదనలు కలెక్టర్ కార్యాలయమునకు అందజేయడమైనదని, అనుమతి రావాల్సి ఉన్నదని మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ కు తెలిపారు. పెట్రోల్ బంక్ ఏర్పాటుకు నిర్దేశించిన స్థలం, ఎన్సీబీ కళ్యాణ మండప ప్రాంతం, ఆ పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి వాటికి సంబంధించిన మ్యాప్ ను తయారుచేసి అందజేయవలసిందిగా ఆయన అధికారులకు సూచించారు. ఈ విషయమై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. బాపట్ల నగరంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలు, భవనాల వివరాల నివేదికను తయారుచేసి అందజేయాలని ఆయన బాపట్ల తహసిల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల తాహాసిల్దార్ సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, బాపట్ల నగర సర్వేయర్ మాధవి మరియు తదితరులు పాల్గొన్నారు.



## క్షతగాత్రుడికి స్నేహితుల చేయూత:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 9
కష్టాలలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం ఏర్పాటు చేసింది ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అని ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షులు మద్దిబోయిన గోపి అన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ కాలుకు దెబ్బ తగిలి పెద్ద గాయంగా మారి వైద్యశాలలో చికిత్స పొందేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న బాపట్ల మండలం వైయస్సార్ నగర్ కు చెందిన మర్రి ముసలారెడ్డికి వైద్య చికిత్స నిమిత్తం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సహాయం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ సంయుక్త కార్యదర్శి బొగ్గవరపు శివకుమార్ మాట్లాడుతూ ఇబ్బందులలో ఉన్న పేదవారిని ఆదుకోవడం కోసం స్నేహితులందరం కలిసికట్టుగా సమస్త ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న పేదలను ఆదుకుంటున్నామన్నారు. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్నామని రానున్న రోజులలో మరింతగా సేవలు పెంచి కష్టాల్లో ఉన్న పేదలకు ఫ్రెండ్స్ సహాయ సహకారాలతో సేవలు చేస్తామని సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరాలశెట్టి నాగరాజు,మచ్చ కృష్ణారెడ్డి,చినిమిల్లి వెంకట్,కొత్త మల్లికార్జునరావు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకురాలు

**చంద్రబాబు ప్రజలు, రాష్ట్రం కోసం శ్రమిస్తుంటే, జగన్ దుష్ప్రచారాన్ని నమ్ముకున్నారు : పద్మావతి**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 09 :
చిలకలూరిపేట: పట్టణానికి చెందిన వైసీపీ మహిళా నాయకురాలు, స్థానిక రామాలయం కమిటీ మాజీ మెంబర్ శ్రీమతి ఆలపాటి పద్మావతి కుటుంబంతో సహా శుక్రవారం టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీ గూటికి చేరిన అనంతరం ఆమె మాట్లాడారు. వైసీపీని నమ్ముకున్నవారికి నయవంచనే మిగులుతుందని, అందుకు తానే ఉదాహరణని, ప్రజలతో పాటు తమ కుటుంబానికి, తనను నమ్మిన కార్యకర్తలకు ఆ పార్టీ తీరని ద్రోహం చేసిందన్నారు. రాష్ట్రం కోసం, ప్రజాసంక్షమం కోసం చంద్రబాబు రేయింబవళ్లు కష్టపడుతుంటే జగన్ మాత్రం దుష్ప్రచారాన్నే నమ్ముకున్నాడని పద్మావతి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు



## సంక్రాంతి కి జూద క్రీడలు వద్దు సాంప్రదాయ క్రీడలు ముద్దు

**- బాపట్ల పట్టణ సీఐ రాంబాబు**

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 9
సంక్రాంతి వేళ జాగ్రత్త ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కోళ్ల పందాలు నిర్వహించరాదు జూదం ఆడరాదు సంక్రాంతి పండుగకు ఊరికి వెళ్లే ప్రజలు మీ ఇంటిలో ఎలాంటి విలువైన వస్తువులు పెట్టుకోరాదు బంగారం,నగదు ఉంటే బ్యాంకులో భద్రపరుచుకోవాలి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని మానిటరింగ్ చేసుకుంటూ ఉండాలి ఇంటికి తాళం వేసినప్పుడు తాళం కనబడకుండా కటన్ ఏర్పాటు చేసుకోవాలి ఇంటి ప్రాంగణంలో రాత్రులు లైట్ ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలి ప్రయాణం చేసే సమయంలో రైల్వేస్టేషన్, బస్టాండ్లలో ఉన్నప్పుడు బంగారం, నగదు,మొబైల్స్ జాగ్రత్తగా ఉంచుకోవాలి ప్రయాణం చేసేటప్పుడు మహిళలు మెడలో విలువైన బంగారం వేసుకోరాదు ద్విచక్ర వాహనం,కార్లలో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలి.అతివేగంగా వెళ్ళరాదు ఉదయాన్నే మంచు సమయంలో ప్రయాణించే వాహనదారులు లైట్స్,ఇండికేటర్స్ వేసుకొని పరిమిత వేగంతో వాహనం నడపాలి యువకులు మద్యం సేవించి వాహనాలు నడపరాదు ప్రయాణ సమయంలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అన్నారు.



## కర్లపాలెం మండలం కట్టవాద గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థుల సహకారం:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 9
కర్లపాలెం మండలం కట్టవాద గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు తమ మాతృ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించారు. ఈ సందర్భంగా పాఠశాలకు ఒక బీరువా, కుర్చీ--టేబుల్‌ను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు యాల్లావుల మురళి కి అందజేశారు. సర్పంచి నక్కల శేషాద్రి టేబుల్ అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి విజయ శ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని పూర్వ విద్యార్థుల చేతుల మీదగా పాఠశాలకు ఫర్నిచర్‌ను అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం ఎంతో ప్రశంసనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పేరలి ఉదయ్ కుమారి, సలగల లావణ్య, కాగిత నాగేశ్వరరావు, మార్పు జోసఫ్, యారం అనీల్ కుమారి, యారం పృథ్వీరాజ్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల సేవా భావనకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.





# అద్దంకి అభివృద్ధి బాట.. బల్లికురవలో రూ.17 కోట్లతో పనులకు శ్రీకారం.

## -నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతున్నాం: మంత్రి గొట్టిపాటి.

## - విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ.. దాతల సహకారం అభినందనీయం: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.



అద్దంకి/బల్లికురవ, పెన్ పవర్
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో అద్దంకి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఓ రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం బల్లికురవ మండలంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీ.సీ జనార్దన్ రెడ్డితో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండల ముఖచిత్రాన్ని మార్చేలా ఒక్కరోజే సుమారు రూ.17 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఇందులో ప్రధానంగా రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు రూ.4 కోట్లతో అద్దంకి-సంతమాగులూరు రోడ్డు విస్తరణకు, రూ.8.80 కోట్లతో పెదజాగర్లమూడి-పూరిమెట్ల రోడ్డు నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపన చేశారు. అలాగే అద్దంకి-సంతమాగులూరు రోడ్డులో రూ.2 కోట్లతో ఏబీసీ కాలువపై నిర్మించిన హైలెవల్ వంతెనను, కొత్తపాలెంలో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా గుంటుపల్లిలో రూ.50 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని, బల్లికురవలో రూ.1.64 కోట్లతో నిర్మించిన కేజీబీవీ బాలికల వసతి గృహాన్ని మంత్రులు ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.

**విద్యార్థులకు అండగా..**

బల్లికురవ జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 248 మంది విద్యార్థినీ విద్యార్థులకు మంత్రులు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. రవాణా సౌకర్యం లేక ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో కిషోర్ గ్రానైట్స్ (సీఎస్ఆర్) నిధుల ద్వారా ఈ సైకిళ్లను అందించినట్లు తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా ఇప్పటివరకు దాతల సహకారంతో సుమారు 6,500 మందికి సైకిళ్లు అందజేశామన్నారు. మంత్రివర్గ సహచరులందరూ అద్దంకి అభివృద్ధికి సహకరిస్తున్నారని, రోడ్ల కోసం మంత్రి జనార్దన్ రెడ్డి రూ.40 కోట్లు, అర్బన్ రోడ్లకు మంత్రి నారాయణ, ఆరోగ్య ఉపకేంద్రాలకు మంత్రి సత్యకుమార్ యాదవ్ రూ.10 కోట్ల నిధులు కేటాయించారని గొట్టిపాటి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో విద్యా సంవత్సరం ఆరంభంలోనే పుస్తకాలు, యూనిఫామ్స్ అందిస్తున్నామని, మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల కొరత తీర్చామని గుర్తుచేశారు.

**విద్యారంగంపై లోకేష్ ప్రత్యేక ముద్ర: మంత్రి జనార్దన్ రెడ్డి**

మంత్రి బీ.సీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతతో విద్యార్థులకు సైకిళ్లు అందించేందుకు ముందుకొచ్చిన కిషోర్ గ్రానైట్స్



ఎం.డి హర్షవర్ధన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యారంగంపై మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, మన విద్యార్థులను గ్లోబల్ స్టూడెంట్లుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వం నాడు-నేడు పేరుతో మధ్యలో వదిలేసిన పనులను తాము పూర్తి చేస్తున్నామన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుబడులు తీసుకొస్తున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీవో లక్ష్మ ప్రసన్న, పలువురు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు





# సెల్ ఫోన్లకు దూరంగా ఉంటేనే, విద్యార్థుల్లో ఆలోచనాశక్తి, జ్ఞానం పెరుగుతాయి : ప్రత్తిపాటి

-అవసరానికి మించిన సాంకేతిక వినియోగం అనర్థదాయకం.

-ఆక్స్ ఫర్డ్ పాఠశాలల్లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్, రోబోటిక్స్ టెక్నాలజీ అవగాహనా సదస్సులో విద్యార్థుల్ని అభినందించిన ప్రత్తిపాటి.

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 09 :
చిలకలూరిపేట : సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ, మానవసంబంధాలు పెంచుకున్నప్పుడే విద్యార్థులు చదువుతో పాటు, సమాజంలోనూ రాణించగలరని.. అప్పుడే వారిలో ఆలోచనాశక్తి, జ్ఞానం వృద్ధి చెందుతాయని, సాంకేతికతను అవసరానికి మించి వినియోగించడం అనర్థదాయకమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శుక్రవారం స్థానిక ఆక్స్ ఫర్డ్ ఐఐటీ పాఠశాలలో నిర్వహించిన రోబోటిక్స్ ఏఐ సాంకేతిక పరిజ్ఞాన అవగాహనా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన.. సైన్స్ ఎగ్జిటిషన్ లో ఉత్తమ ప్రాజెక్టులు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయుల్ని ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థుల అభ్యున్నతి కోసం విద్యాశాఖ మంత్రి లోకేశ్ ప్రభుత్వ పాఠశాలల్ని నైపుణ్య కేంద్రాలుగా మారుస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు.




మైనారిటీ విద్యార్థులకు ప్రత్యేకంగా ఉర్దూ అకాడమీ నుండి కంప్యూటర్ పరిజ్ఞానం అందించటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎల్లప్పుడు ముందుటారని తెలిపారు. ప్రతి విద్యార్థికి అర్థమయ్యేలా ఉపాధ్యాయులు ఏఐ, రోబోటిక్స్, క్వాంటమ్ పరిజ్ఞానంపై అవగాహన కల్పించాలని ప్రత్తిపాటి సూచించారు.కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫరూక్ షుబ్లీ, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, జమాల్ భాషా, ఆక్స్ ఫర్డ్ ఐఐటీ స్కూల్ డైరెక్టర్లు హనీఫ్, డాక్టర్ సుష్మ, పట్టణ సీఐ రమేష్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై అవగాహనను కల్పించాలి: ఏపీఎం

భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి,09:
ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ అన్నారు.మండల విద్యా వనరుల కేంద్రంలోని మీటింగ్ హాలో మండల సమాఖ్య కోశాధికారి కట్టా జ్యోతి అధ్యక్షతన భట్టిప్రోలు మండలసమాఖ్య కార్యనిర్వాహక సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపిఎం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ మండలం పరిధిలో ఉన్న 40 గ్రామసంఘాలలో ప్రతినెలా క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలన్నారు.సమావేశాల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని,ఆసక్తి మరియు అర్హత ఉన్నవారికి బ్యాంక్ వారు మరియు ప్రాజెక్ట్ ద్వారా ఇచ్చే వివిధ రకాల ఋణాలు ప్రతి కుటుంబానికి ఇప్పించి సుస్థిర జీవనోపాదులు ఏర్పాటు చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈక్రమంలో మండలానికి 500 మందికి పాడిగేదెలు, 200 మందికి పెరటి కోళ్ళు, ఇప్పించాలన్నారు. అలాగే ఈరోజు దోవా ఝాన్సీ రాణి అధ్యక్షతన ఈ పీ ఓ, బి ఓ డి సమావేశం నిర్వహించి చిన్న సన్నకారు మరియు కౌలు రైతులకు(ఎఫ్ పి జి.(గ్రూపులలో ఉన్న మహిళలకు)రుణాల రూపంలో వ్యవసాయ అనుబంధ వస్తువులు లేదా పరికరాలు ఇప్పించి వారికి తోడ్పాటును అందించాలన్నారు. ఈసమావేశం సందర్భంగా ఏపీ సీ యన్ ఎఫ్,సి అర్ పి ల.ద్వారా సమావేశం దగ్గర ప్రత్యేక స్టాల్ ను ఏర్పాటుచేపించి రసాయనేతర ఎరువులద్వారా పండించిన నాణ్యమైన పంటలను మహిళలకు అందుబాటులో ఉంచటం జరిగింది.
(రాగిపిండి,నాటు కందిపప్పు,మినప పప్పు,పెసరపప్పు,శనగ నూనె,తేనె,బాదం పప్పు,కిస్మిస్ లు



మరియు అన్నీ రకాల కషాయాలు,ఘన జీవామృతం,ఆకు కూరలు,కూరగాయల స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగింది.కార్యక్రమంలో మండల సమాఖ్య కార్యనిర్వాహక సభ్యులు,ఎఫ్ పి ఓ,బి ఓ డి సబ్యులు సి సి లు,యానిమేటర్లు,అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకిలో ప్రగతి పవనాలు.. రహదారులు, మురుగు కాలువల నిర్మాణానికి రూ. 3 కోట్లు మంజూరు.

మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక కృషితో 30 పనులకు ఆమోదం.-పరిపాలనా పరమైన అనుమతులు జారీ చేసిన అధికారులు.

అద్దంకి, పెన్ పవర్ జనవరి 9
అద్దంకి పట్టణ అభివృద్ధిపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక దృష్టి సారించారు. పట్టణ ప్రజల చిరకాల సమస్యలను పరిష్కరించే దిశగా ఆయన చేసిన కృషి ఫలించింది. మంత్రి ప్రత్యేక చొరవతో అద్దంకి పురపాలక సంఘం (మున్సిపాలిటీ) పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం రూ. 3 కోట్ల ప్రత్యేక నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు నిధులు విడుదల చేస్తూ సంబంధిత శాఖాధికారులు పరిపాలనా పరమైన అనుమతులు జారీ చేశారు.

**30 అభివృద్ధి పనులకు శ్రీకారం**

పట్టణంలోని పలు విభాగాల్లో (వార్డుల్లో) సిమెంట్ రహదారులు, మురుగు నీటి వ్యవస్థ సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన మంత్రి గొట్టిపాటి, పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ అధికారులతో చర్చించారు. సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది. దీనికి అనుగుణంగా రాష్ట్ర పట్టణ మౌలిక సదుపాయాల కల్పన సంస్థ అధికారులు గురువారం పరిపాలనా పరమైన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులతో పట్టణ వ్యాప్తంగా సుమారు 30 అభివృద్ధి



పనులను చేపట్టనున్నారు.

**అభివృద్ధి జరిగే ప్రాంతాలివే..**

మంజూరైన నిధులతో పట్టణంలోని 1, 2, 3, 4, 5, 7, 8, 9, 10, 13, 14, 16, 17, 18, 19, 20 వ వార్డుల పరిధిలో కీలకమైన పనులు జరగనున్నాయి. ప్రధానంగా అంతర్గత సిమెంట్ రహదారుల నిర్మాణం, మురుగునీటి పారుదల కోసం కాలువల నిర్మాణం చేపట్టనున్నారు. నిధులు మంజూరు కావడంతో త్వరలోనే గుత్తేదారుల ఎంపిక ప్రక్రియ (టెండర్లు) పూర్తి చేసి పనులు ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.
పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకురావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చిన్న గొల్లపాలెం గ్రామంలో సముద్రపు కోత గురైన గ్రామాలను ఎంపీ బాలశౌరి కాగిత కృష్ణ ప్రసాద్ పర్యటన








మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 09:
మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం లో చిన్న గొల్లపాలెం ఎటి పవర్ గ్రామంలో సముద్రపు కోతకు గురై దాదాపు 1000 నుండి 1200 ఎకరాల వరకు సముద్రం లో కలిసిపోయాయి.
దీనికి గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుతున్నారు.
దీనికి సంబంధించి విషయాన్ని జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా చిన్న గొల్లపాలెం గ్రామాన్ని పర్యటించి ఈ గ్రామాన్ని డాక్టర్ కంకర రావు ఆర్టిస్ట్ స్టండ్ డిపార్ట్మెంట్ మిగిలిన సైన్స్ స్టిస్టులంతా వచ్చి ఈరోజు చిన్న గొల్ల పాలెం గ్రామం లో బోట్లులో సముద్రంలో గంటసేపు పర్యటించి ఎక్కడైతే కోతకు గురవుతుందో ఆ ప్రాంతాన్ని చూస్తూ దీన్నే ప్రాపర్ గా ఈ విషయాన్ని సబ్జెక్ట్ అర్థం చేసుకుని సైన్సిస్టులు ప్రాజెక్టు కూడా తయారు చేస్తారు.
సుమారుగా 200 నుండి 300 కోట్ల రూపాయలు వరకు ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఈ గ్రామంలో ఎటువంటి కోతకు గురవకుండా దాన్ని అడ్డుకట్ట వేయడానికి అధికారులతో చర్చించి ప్రాజెక్టు సంక్షన్ అయ్యే విధంగా ఒక పార్లమెంట్ సభ్యుడిగా శాసనసభ్యులుగా కాగిత కృష్ణ ప్రసాద్ కలిసి పర్యవేక్షంచి వీలైనంత త్వరలో పనిచేస్తాం.
కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ...
చిన్న గొల్ల పాలెం గ్రామం లో చాలా కాలంగా ఇబ్బంది పడుతున్న గ్రామాలను ఎస్పీ తో కూడా పూర్తిగా స్టడీ చేసి సెంట్రల్ గవర్నమెంట్ తో కూడా టెస్టులు పెట్టుతో టీం కూడా రావడం జరిగింది.
ఏదైతే ఉందో పాత కాలువ ఎటి మొగ ఈ రెండు ఉప్పుటేరు కాలువలో ఎంపీ , ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఢిల్లీ నుంచి వచ్చిన బృందంతో కలిసి



ఉప్పుటేరులో పర్యటించి ఏదైతే కోతకు గురవుతున్న గ్రామాలను పరిశీలించి గ్రామస్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు.



# డాక్టర్ జాన్ డేవిడ్ సేవలు ఆదర్శనీయం : జెస్సీ ఎస్ బర్నబాస్

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 09 :
చిలకలూరిపేట : కష్టాల్లో ఉన్న పేద వర్గాలను ఆదుకోవడం తో పాటు వారి పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలని లక్ష్యంతో విద్యా బుద్ధులు నేర్పించిన డాక్టర్ జాన్ డేవిడ్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఫా ర్ కార్నర్స్ డైరెక్టర్ డాక్టర్ జెస్సియస్ బర్నబాస్ అన్నారు. పట్టణంలోని ఏఎంజి సమస్త ప్రాంగణంలో శుక్రవారం డాక్టర్ జాన్ డేవిడ్ వర్ధంతిని పురస్కరించుకొని వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జెస్సి ఎస్ బర్నబాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేవుని పిలుపుమేరకే ఆయన ఏ ఎం జి, ఫార్ కార్నర్స్, వేద సంస్థలను స్థాపించడం ద్వారా ఉచిత విద్యతోపాటు వేలాదిమంది వ్యాధిగ్రస్తులకు వైద్యం అందించడంతోపాటు పాటు వారి కుటుంబాలకు బాసటగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా ఆయన సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం జాన్ డేవిడ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సత్యంబాబు , బోర్డు సభ్యులు మోజస్, ప్రసన్న, పీటర్ తదితరులు పాల్గొన్నారు

# చిలకలూరిపేట పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం





చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 09 :
చిలకలూరిపేట: తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా పార్టీ పట్టణ స్థాయి కార్యవర్గాల ఎన్నిక ప్రక్రియలో భాగంగా పార్టీ శ్రేణులు ఎన్నుకోవటం జరిగింది. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సంస్థాగత ఎన్నికలో భాగంగా చిలకలూరిపేట పట్టణ ముస్లిం మైనారిటీ కార్యవర్గాన్ని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.
చిలకలూరిపేట పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ కమిటీ అధ్యక్షులుగా షేక్ కరీం , ప్రధాన కార్యదర్శిగా షేక్ సుభాని( చోటు ) మరియు ఉపాధ్యక్షులు గా షేక్ జానీ భాషా , షేక్ ఖాజా మొహిద్దిన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిక కాబడిన నేతలు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కి తమ ధన్యవాదాలను తెలియజేశారు. ఎన్నిక కార్యక్రమంలో నెల్లూరి సదాశివ రావు , షేక్ కరిముల్లా , పఠాన్ సమద్ ఖాన్ , మద్దుమాల రవి తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీఎం.ఆర్.ఎఫ్ సాయం.. ప్రజారోగ్యానికి వరం : ప్రత్తిపాటి

కూటమిప్రభుత్వంలో ప్రజలకు అనారోగ్య సమస్యల బాధలుండవు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.




చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 09 :
ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం.ఆర్.ఎఫ్) సాయం.. తమ ఆరోగ్య రక్షణకు ప్రజలకు ప్రభుత్వం అందించిన గొప్ప వరమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నగదు చెక్కులు పంపిణీ చేశారు. 52 మంది లబ్ధిదారులు..వారి కుటుంబసభ్యులకు రూ. 30 లక్షల విలువైన చెక్కుల్ని అందచేసిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు.కూటమిప్రభుత్వంలో ప్రజలెవరూ అనారోగ్య సమస్యలతో బాధపడకూడదనే సదుద్దేశంతోనే, ముఖ్య మంత్రి చంద్రబాబు సీఎం.ఆర్.ఎఫ్ సాయం అందచేస్తున్నారన్నారు. అర్హులైన వారికి సకాలంలో ప్రభుత్వం నుంచి సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, బండారుపల్లి సత్యనారాయణ , జవ్వాజి మధన్ మోహన్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, పోపూరి వెంకయ్య, పోపూరి రాఘవయ్య, వెంకట రత్తయ్య, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రావినూతలలో అట్టహాసంగా ప్రారంభమైన 32వ ఇంటర్ స్టేట్ టీ - 20 టోర్నీ (సంక్రాంతి కప్ - 2026)

## 'సంక్రాంతి కప్-2026'ను ప్రారంభించిన దామచర్ల సత్య, పట్టాభిరామ్-సంక్రాంతి కప్: తొలి రోజు ఏసీసీ ఎలెవన్, జీడీసీఏ జట్ల విజయభేరి




అద్దంకి/కొరిశపాడు, పెన్ పవర్ జనవరి 9
ప్రకాశం జిల్లా, కొరిశపాడు మండలం, రావినూతల ఆర్.ఎస్.సీ.ఏ స్టేడియంలో 32వ ఇంటర్ స్టేట్ టి-20 క్రికెట్ టోర్నమెంట్ ( సంక్రాంతి కప్-2026) శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా టోర్నీని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి. పట్టాభిరామ్, ఏ.పీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ (సత్య) ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ?ముందుగా అతిథులు క్రీడా మైదానంలోకి చేరుకుని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని, వారితో కరచాలనం చేసి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమానికి భారత బ్యాడ్మింటన్ సమాఖ్య మాజీ కార్యదర్శి కరణం చెంచు పున్నయ్య చౌదరి అధ్యక్షత వహించగా, శ్రీ భ్రమరా టౌన్‌షిప్స్ ఎం.డీ గల్లా రామచంద్రరావు, తదితర ప్రముఖులు హాజరయ్యారు. ?సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో విజేతలకు మొత్తం రూ. 6 లక్షల విలువైన నగదు బహుమతులు అందించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు కారుసాల. నాగేశ్వరరావు (బాబు) తెలిపారు. ఈ పోటీలు ఈ నెల 9వ తేదీ నుండి 16వ తేదీ వరకు జరగనున్నాయి.

**మొదటి రోజు మ్యాచ్ ఫలితాలు**

ఉదయం ఏసీసీ ఎలెవన్, ఆస్పైర్ ఎలెవన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఏసీసీ ఎలెవన్ జట్టు 78 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఏసీసీ ఎలెవన్ నిర్ణీత 15 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌట్ అయ్యింది. కే. ఆనంద్ జోషియా (50), షేక్ జునేద్ (33) రాణించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన




ఆస్పైర్ ఎలెవన్ జట్టు 14.2 ఓవర్లలో 112 పరుగులకే కుప్పకూలింది. ఆస్పైర్ ఆటగాడు ఆదిల్ బేగ్ (53) అర్ధసెంచరీతో ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకపోయింది. బౌలింగ్‌లో ఆస్పైర్ బౌలర్ జగదీష్ రెడ్డి 4 వికెట్లు తీయగా, ఏసీసీ ఎలెవన్ బౌలర్లు యాసిర్ రషీద్, షేక్ జునేద్ చెరో 3 వికెట్లు పడగొట్టారు.

**మధ్యాహ్నం మ్యాచ్ వివరాలు**

మధ్యాహ్నం జరిగిన ఉత్కంఠ పోరులో జీడీసీఏ ఎలెవన్ జట్టు, క్లాసిక్ 11 సిసి ఆవడి పై 11 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత



బ్యాటింగ్ చేసిన జీడీసీఏ ఎలెవన్ 15 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 146 పరుగులు చేసింది. ఎస్.కె. ఎండీ తౌఫిక్ 47 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. క్లాసిక్ 11 బౌలర్ విమల్ 4 వికెట్లతో చెలరేగాడు. అనంతరం 147 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన క్లాసిక్ 11 జట్టు 15 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 135 పరుగులు మాత్రమే చేయగలిగింది. సునీల్ ఎంజీ (37) పోరాడినా జట్టును గెలిపించలేకపోయారు.

ఈ మ్యాచ్‌లను తిలకించేందుకు క్రీడాకారులు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఆరవ రోజుకు చేరిన 75 వ శ్రీరామ నామస్మరణ కోటి మహోత్సవాలు

భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 09:
మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పంచాయతీ కి చెందిన అద్దేపల్లి గ్రామంలో శ్రీరామ నామ క్షత్రం లో 75వ శ్రీరామ నామ స్మరణ కోటి వజ్రోత్సవ మహోత్సవాలు శుక్రవారం నాటికి ఆరవ రోజుకు చేరాయి. ఉదయం గం 4 లకు జై మార్కండేయ భజన భక్త సమాజం ఆర్గనైజర్ వంగర వీరాంజనేయులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రభాత సేవ నిర్వహించారు. ఏడు గంటలకు శ్రీ కోదండరామ ప్రభువుకు సహస్రనామార్చన పూజ జరిపారు అనంతరం విరాళాలు అందించిన దాతల పేర్లతో గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. గం 8.లకు శ్రీరామ యజ్ఞాన్ని జరిపారు. యజ్ఞంలో బొలిశెట్టి సునీల్ కుమార్..శ్రీలక్ష్మి,కాటా బొత్తుని అనంత పద్మనాభ సాంబశివరావు..దేవి, డొక్కు సుబ్బారావు.. నాంచారమ్మ,గోలి వేణుగోపాలరావు.. ప్రసన్నలక్ష్మి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం తాతావారి పాలెం కు చెందిన వాకా గోవర్ధన ఆధ్వర్యంలో శ్రీరామ రామ సబ్తాక్షరి పటంతో నగరోత్సవం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు శ్రీరామ పట్టాభిషేకం మహోత్సవాన్ని కాగిత ఆంజనేయులు..జ్యోతి,కుందేటి రమేష్..లక్ష్మి,కొన్నిపాటి నారాయణరావు.. మోహన రత్నం, మద్దుల గోవిందరాజులు..లక్ష్మి కుమారి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. రాత్రి గం 7 లకు శ్రీ లక్ష్మి కూచిపూడి నృత్య కళా కేంద్రం తెనాలి వారిచే ఏ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాలను రామనామ క్షత్రం



అధ్యక్షులు కొన్నిపాటి భాస్కరరావు,కాగిత ఆంజనేయులు,వంగర చలమయ్య సిద్ధాంతి తదితరులు పర్యవేక్షించారు.

# ఈనెల 11న కారంపూడి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనున్న ఎంపీ, ఎమ్మెల్యే

**- విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తోట ఆల్లయ్య**



పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల డిసెంబర్ 09=
ఈనెల 11న కారంపూడి మండలంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ,మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పర్యటిస్తున్నట్లు కారంపూడి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తోట ఆల్లయ్య తెలిపారు. శుక్రవారం కారంపూడి లో మీడియా తో మాట్లాడుతూ కారంపూడి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన నిర్మాణం, మినీ గోకుల షెడ్లు, గురుకుల పాఠశాలలో నూతన భవనాల నిర్మాణ పనులు శంకుస్థాపన, ఒప్పిచర్ల గ్రామంలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ, మినీ గోకుల షెడ్లు ప్రారంభం, మిర్యాల గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభం, నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన నిర్మాణ పనులు శంకుస్థాపన, నరమాలపాడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు శంకుస్థాపన, మినీ గోకుల షెడ్లు ప్రారంభోత్సవం కార్యక్రమానికి మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# ప్రత్యేక ఇంటెన్సివ్ ఓటర్ల జాబితా సవరణ పగడ్బందీగా చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్

మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 09:
ప్రత్యేక ఇంటెన్సివ్ ఓటర్ల జాబితా సవరణ పగడ్బందీగా చేపట్టి పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావుతో కలిసి ప్రత్యేక ఇంటెన్సివ్ ఓటర్ల జాబితా సవరణపై (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బూత్ స్థాయి అధికారులు తదితర ఎన్నికల విభాగం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2002 ఓటర్ల జాబితాలోని ఓటర్లను 2025 ఓటర్ల జాబితాలోని ఓటర్లతో మ్యాపింగ్ చేయాలని, అదేవిధంగా 2025 ఓటర్ల జాబితాలోని ఓటర్లను 2002 సంవత్సరంలో ఉన్న ఓటర్లతో వెరిఫై చేసి సంతాన (ప్రొజెనీ) మ్యాపింగ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఒక ఓటరు, ఒక నియోజకవర్గంలో మాత్రమే ఓటు కలిగి ఉండేలా చూడాలన్నారు. వ్యక్తి మరణించినా, ఇతర ప్రాంతాలకు వలసపోయినా, ఓటర్ల వివరాలను పరిశీలించి వారి ఓట్లను నిబంధనల ప్రకారం తొలగించే విధంగా బిఎల్వోలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రతి పోలింగ్ బూత్ కు బిఎల్ఏ ను తప్పనిసరిగా నియమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఐఆర్ నిర్వహించే సమయంలో ప్రతి బిఎల్వో ఎన్యుమరేషన్ ఫారంను ప్రతి ఓటర్కు తప్పనిసరిగా అందజేయాలని, అదేవిధంగా నిబంధనల ప్రకారం అర్హులైన వారిని ఓటరుగా తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ నిర్వహించు సమయంలో మొదటి అప్పీల్ అధికారిగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్, రెండవ అప్పీల్ అధికారిగా ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి ఉంటారని



కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు పోతురాజు(ఇంచార్జ్), జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్, పలు జిల్లా అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా హుషారుగా..... సంక్రాంతి సంబరాలు....

## పల్లెల్లో అట్టహాసంగా సిద్ధమవుతున్న కోడిపందేల బరులు.....



మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 09:
కృష్ణా జిల్లా లో బరుల వైపు కన్నెత్తి చూడకుండా ఉండటానికి పలు డిపార్ట్మెంట్లకు లక్షల్లో తాయిలాలు అందిస్తున్నట్లు బాహాటంగా చెప్పుకుంటున్న బరుల నిర్వాహకులు....
కోడిపందేలు... పేకాట...గుండాట...లాటరీలు...
కాయ్ రాజా కాయ్...పలు చిత్ర విచిత్ర ఆటలతో కళకళలాడుతూ మరో లోకాలను పరిచయం చేయబోతున్నాయి ....పందెం రాయుళ్ళకి కావాల్సిన వినోదం... జోబులు ఖాళీ చేసుకొని వళ్ళు గుళ్ళ చేసుకొని లబోదిబో అంటూ ఏడ్చేవాళ్ళు లేకపోరు....కనీసం కన్నెత్తి అటువైపుకు కూడా చేసే ధైర్యం ఏ డిపార్ట్మెంట్ వారు చేయరు అనేదానికి అతిశయోక్తి కాదు....చివరి రోజు మాత్రం కొన్ని డిపార్ట్మెంట్ వారు వచ్చి చేసే హడావుడి మామూలుగా ఉండదు ఎంత చిత్రమో




# వెలుగు సిబ్బందితో సమీక్ష నిర్వహించిన డిఆర్డిఏ పిడి నారాయణరావు

కందుకూరు, పెన్ పవర్ జనవరి, 09:
ప్రకాశం జిల్లా డిఆర్ డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణరావు కందుకూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల వెలుగు శాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గం ఇటీవల ప్రకాశం జిల్లాలో కలిసిన నేపథ్యంలో ఆయన ఈ సమీక్ష సమావేశం నిర్వహించారు. కందుకూరు ఆర్డీవో ఆఫీస్ మీటింగ్ హాల్ నందు జరిగిన సమావేశంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి నారాయణరావు పాల్గొని మహిళాభివృద్ధి సంక్షమానికి అవసరమైన చర్యలు గురించి సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. డిఆర్డిఏ వెలుగు ద్వారా చేపడుతున్నటువంటి బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, సిఐఎఫ్, ఉన్నతి మొదలైన వాటి గురించి ప్రతి నెల గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి వాళ్లకు కావాల్సిన జీవనోపాధిలో అందించి ఏర్పరచుకునే విధంగా ప్రోత్సహించి సకాలంలో తిరిగి చెల్లించే విధంగా చేస్తూ ప్రతి నెల రికార్డ్స్ అప్డేట్ చేయాలని చెప్పి తెలియజేయడం జరిగింది ఈ సమావేశంలో ఏపీడి నీలకంఠేశ్వర్ రెడ్డి తో పాటు కందుకూరు నియోజకవర్గం పరిధిలోని ఏపీఎంలు సీసీలు మరియు వివోఏలు పాల్గొన్నారు



# అవార్డుకి ఎంపికైన శ్రీనివాసరెడ్డి.

భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 09:
వివేకానంద విద్యా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా అందించే "వివేకానంద పురస్కారం 2026"మండలంలోనిఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు తుమ్మ శ్రీనివాసరెడ్డి ఈ అవార్డుకు ఎంపికయ్యారు. వీరు వ్యాయామ ఉపాధ్యాయులుగా విద్యార్థిని, విద్యార్థులను ఆటపాటలలో చక్కగా తీర్చిదిద్దుతూ జాతీయ రాష్ట్ర అవార్డులను తీసుకొస్తూ యోగా ఆసనాలలో తనదైన ముద్ర వేసి అవార్డులను తీసుకుంటూ, భగవద్గీత ఆధ్యాత్మిక విషయాల్లో ప్రత్యేక ప్రతిభ కనపరుస్తూ వచ్చారు. వీరి విశేష కృషికి గుర్తింపుగా ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు అవార్డు ఎంపిక సంఘం శు క్రవారం తెలియపరిచింది. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించు వివేకానంద జయంతి ఉత్సవాలలో భాగంగా జనవరి 12వ తేదీ ఐలవరంలో ఈ అవార్డును సంస్థ అధ్యక్షులు జంజనం హేమశంకరరావు కార్యదర్శి బూదాటి జ్యోతిలక్ష్మి లు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో పొన్నపల్లి సత్యనారాయణ, చింతల మురళీకృష్ణ, చందలూరి నరసింహారావు,దీపాల శివప్రసాద్,వామనపల్లి కోటేశ్వరరావు,కొసనం భాస్కర వెంకటరమణ, మాచర్ల రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# టి ఎం రావు పాఠశాలలో సంక్రాంతి సంబరాల వేడుకలు



భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 09:
మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాల వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలలో ప్రార్థనతో కార్యక్రమాలు ప్రారంభించారు. తొలుత పదవ తరగతి విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించుటకు జిల్లా పరిషత్ కార్యాలయం వారు రూపొందించి విద్య జ్యోతి పుస్తకాలను స్థానిక జడ్పిటిసి తిరువీధుల ఉదయ్ భాస్కరి, ఎంఈఓ దేవరాజ్ విద్యార్థులకు అందించారు. తదనంతరం బాలికలకు ముగ్గుల పోటీలు బాలలకు గాలిపటాలను ఎగురవేసే పోటీని ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు తూనుగుంట్ల సుధారాణి,భట్టిప్రోలు వనిత కుబేర వాసవి క్లబ్ అధ్యక్షులు పెనుగొండ నాగరాజు కుమారి నిర్వహించారు. గాలిపటాల పోటీలకు టిఎంఆర్ రావు ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చందులూరు రామకోటేశ్వరరావున్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. పాఠశాలలో భోగిమంటలు గొబ్బెమ్మల వేడుక, బొమ్మల కొలువు, సాంస్కృతిక కార్యక్రమాల్లో మన సంస్కృతిని విద్యార్థులకు తెలియజేయజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు అధ్యక్షత



వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ఎస్ వెంకట రమణ,పాఠశాల డైరెక్టర్ సీతారత్నం, ఎస్ఎంసి చైర్ పర్సన్ ఏ సుగుణ కుమారి, ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరమ్మ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉపాధ్యాయ తర సిబ్బంది పాల్గొన్నారు. విజేతలకు అతిథులచే బహుమతి ప్రధానం గావించారు.

## ఎడిటర్ వ్యూ

# జాతి సమగ్రతకు వారధి.. విశ్వవ్యాప్త హిందీ సారథి!

ప్రపంచ వ్యాప్తంగా హిందీ భాష ప్రాముఖ్యతను చాటి చెప్పే ఉద్దేశంతో ప్రతి ఏటా జనవరి 10న ప్రపంచ హిందీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ దినోత్సవానికి ప్రేరణగా నిలిచింది 1975 జనవరి 10న మహారాష్ట్రలోని నాగపూర్‌లో నిర్వహించిన తొలి ప్రపంచ హిందీ సదస్సు. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో జరిగిన ఆ సదస్సు, హిందీ భాషకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చే దిశగా కీలకమైన మైలురాయిగా నిలిచింది. దాని స్మారకార్థంగా 2006లో అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ జనవరి 10ను 'ప్రపంచ హిందీ దినోత్సవం'గా అధికారికంగా ప్రకటించారు. భారత జాతీయోద్యమ కాలంలో దేశవ్యాప్తంగా ప్రజలను ఏకతాటిపై నడిపించడంలో హిందీ భాష కీలక పాత్ర పోషించింది. మహాత్మా గాంధీ హిందీని "ఐక్యత భాష"గా అభివర్ణిస్తూ, దేశమంతటా సంభాషణకు, ఆలోచనల మార్పిడికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని నమ్మారు. ఆ స్ఫూర్తితోనే భారత రాజ్యాంగ నిర్మాతలు హిందీకి అధికార భాషా హోదా కల్పించారు. 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగ సభలో జరిగిన చర్చల అనంతరం, దేవనాగరి లిపిలో వ్రాయబడే హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా స్వీకరించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 343 ద్వారా ధృవీకరించబడింది. హిందీకి అధికార భాషా హోదా సాధించడంలో రాజ్యాంగ సభలో కీలకంగా కృషి చేసినవారిలో రాజేంద్ర ప్రసాద్, బాబూ రాజేంద్ర ప్రసాద్ (బిహార్‌కు చెందిన ప్రముఖ నేత), హజారీ ప్రసాద్ ద్వివేది, కాకా కలేల్కర్, మైథిలీ శరణ్ గుప్త్, సేఠ్ గోవింద్ దాస్ వంటి మహానుభావులు ఉన్నారు. వారి దీర్ఘకాల ప్రయత్నాల ఫలితంగా హిందీ, ఇంగ్లీష్‌తో పాటు భారత యూనియన్ స్థాయిలో అధికార భాషగా స్థిరపడింది. ప్రస్తుతం భారతదేశంలో 22 షెడ్యూల్డ్ భాషలు ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వ పరిపాలనలో ప్రధానంగా ఉపయోగించబడుతున్నవి హిందీ, ఇంగ్లీష్ మాత్రమే. భాషా చరిత్రను పరిశీలిస్తే, హిందీ ఇండో–యూరోపియన్ భాషా కుటుంబానికి చెందిన ఇండో–ఆర్యన్ శాఖలోని భాష. "హిందీ" అనే పదం పర్షియన్ మూలాలనుంచి వచ్చింది. పాత పర్షియన్‌లోని "హింద్" అనే పదం సంస్కృతంలోని "సింధు" నదిని సూచించేదిగా భావిస్తారు. కాలక్రమంలో ఇది భారతదేశాన్ని సూచించే పదంగా మారింది. హిందీ భాషకు సంస్కృతం ప్రధాన ఆధారంగా ఉన్నప్పటికీ, ఉత్తర భారతదేశంలో ఇస్లామిక్ పాలన కాలంలో పర్షియన్, అరబిక్, టర్కిష్ భాషల ప్రభావంతో అనేక రుణపదాలు ఇందులో చేరాయి. ఆ ప్రభావాల సమ్మేళనంతో హిందూస్థానీ రూపుదిద్దుకుంది; దానిలోనుంచే ఆధునిక హిందీ, ఉర్దూ భాషలు ప్రత్యేకంగా అభివృద్ధి చెందాయి.

అవధి, బ్రజ్ వంటి మాండలికాలు హిందీ సాహిత్య సంప్రదాయానికి పునాదులు వేశాయి. మొఘల్ కాలం చివరి దశలో హిందీకి భాషా ప్రతిష్ట మరింత పెరిగింది. 18వ శతాబ్దం చివరి నాటికి ఆధునిక హిందీ సాహిత్య సంప్రదాయం స్పష్టమైన రూపాన్ని సంతరించుకుంది. బ్రిటిష్ పాలన కాలంలో హిందీని ఉత్తర భారతదేశం అంతటా సాధారణ సంభాషణ భాషగా ప్రోత్సహించడం జరిగింది. 19వ శతాబ్దం చివర్లో ఉర్దూ నుంచి వేరుగా హిందీని ప్రామాణిక రూపంలో అభివృద్ధి చేయాలనే ఉద్యమం బలపడింది.

నేడు హిందీ 9 రాష్ట్రాల్లో మరియు 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో అధికార భాషగా, మరికొన్ని రాష్ట్రాల్లో అదనపు అధికార భాషగా వినియోగంలో ఉంది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, అండమాన్?నికోబార్ దీవులు వంటి కేంద్రపాలిత ప్రాంతాల్లో హిందీ విస్తృతంగా ఉపయోగించబడుతోంది. 1954లో కేంద్ర ప్రభుత్వం హిందీ వ్యాకరణాన్ని ప్రామాణీకరించేందుకు కమిటీని నియమించగా, దాని నివేదిక 1958లో "ఎ బేసిక్ గ్రామర్ ఆఫ్ మోడరన్ హిందీ"గా విడుదలైంది. దీని ద్వారా లిపి, ఉచ్చారణ, వ్యాకరణంలో ఏకరీతిని తీసుకువచ్చే ప్రయత్నం జరిగింది.

ప్రపంచవ్యాప్తంగా హిందీ మాట్లాడేవారి సంఖ్య కోట్లలో ఉంది. భారతదేశం వెలుపల నేపాల్‌లో సుమారు 20 లక్షల మందికి పైగా, అమెరికాలో ఎనిమిది లక్షలకు పైగా, మారిషస్, ఫిజీ, దక్షిణాఫ్రికా, సురినామ్, యునైటెడ్ కింగ్‌డమ్, న్యూజిలాండ్, జర్మనీ వంటి దేశాల్లో లక్షల సంఖ్యలో హిందీ మాట్లాడేవారు ఉన్నారు. ఫిజీలో "ఫిజీ హిందీ"గా పిలవబడే రూపం రాజ్యాంగ పరిరక్షణ పొందింది. నేపాల్ జనగణనల ప్రకారం అక్కడ హిందీ మొదటి లేదా రెండవ భాషగా విస్తృతంగా వినియోగంలో ఉంది. దక్షిణాఫ్రికాలో కూడా హిందీ రక్షిత భాషగా గుర్తింపు పొందింది. అంతర్జాతీయ అంచనాల ప్రకారం హిందీ నేడు ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషలలో ఒకటి. సుమారు 25 కోట్ల మంది హిందీని మాతృభాషగా, దాదాపు 150?180 కోట్ల మంది రెండవ లేదా మూడవ భాషగా ఉపయోగిస్తున్నారని భావిస్తున్నారు. ఈ సంఖ్యలు హిందీకి ఉన్న విస్తృతి, ప్రభావాన్ని స్పష్టంగా తెలియజేస్తాయి. అయితే, భారతదేశం వంటి బహుభాషా సమాజంలో మాతృభాషల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 351 ప్రకారం రాష్ట్రాలకు తమకు నచ్చిన భాషలో పరిపాలన నిర్వహించే స్వేచ్ఛ ఉంది. హిందీని బలవంతంగా రుద్దడంపై గతంలో, ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో, తీవ్ర ప్రతిఘటన వ్యక్తమైంది. దానికి పరిష్కారంగా 1963 అధికార భాషల చట్టం తీసుకువచ్చారు. నేటి విద్యావేత్తల అభిప్రాయం ప్రకారం ప్రాథమిక విద్య మాతృభాషలోనే అందాలి. అంతర్జాతీయ స్థాయిలో సంభాషణ కోసం ఇంగ్లీష్‌కు ఉన్న ప్రాముఖ్యతను కూడా విస్మరించలేం. అందుకే మాతృభాష, హిందీ, ఇంగ్లీష్‌ల మధ్య సమతుల్యత సాధించాల్సిన అవసరం ఉంది. నరేంద్ర మోడీ ప్రభుత్వం కూడా ఇదే దిశగా, ప్రాథమిక దశలో మాతృభాషలో విద్యను ప్రోత్సహించడంపై దృష్టి సారించింది. భిన్న భాషలు, సంస్కృతులు కలిగిన భారతదేశంలో పరస్పర అవగాహనకు ఒక ఉమ్మడి భాష అవసరం అనేది వాస్తవం. అదే సమయంలో ప్రతి భాషకూ సమాన గౌరవం, సమాన అవకాశాలు కల్పించడమే నిజమైన జాతీయ ఐక్యతకు పునాది. ఈ నేపథ్యంలో హిందీ భాష జాతి ఐక్యతకు దోహదకారి అయినప్పటికీ, మాతృభాషల పరిరక్షణతో పాటు సమన్వయ దృక్పథం అవసరమనే సందేశాన్ని ప్రపంచ హిందీ దినోత్సవం మనకు గుర్తు చేస్తుంది.

# మన భూములపై ఆయన ఫోటో ఏంటి?

- 2 పేజి తరువాయి

మీ భూముల వివరాలన్నీ వారి అనుచరులు అమెరికాలో పెట్టుకున్నారు. ప్రజలు సరైన సమయంలో బ్యాలెట్ ద్వారా తగిన బుద్ధి చెప్పారు" అని అన్నారు. భూమి అంటే రైతుకు కేవలం ఆస్తి కాదని, అదొక విశ్వాసం, కుటుంబంతో పెనవేసుకుపోయిన సెంటిమెంట్ అని చంద్రబాబు పేర్కొన్నారు. కరోనా సమయంలో అందరూ సెలవులు తీసుకున్నా, దేశానికి అన్నం పెట్టే రైతుకు మాత్రం సెలవు లేదని గుర్తుచేశారు. గత పాలకుల తీరు వల్ల తాను ఎక్కడికి వెళ్లినా భూ వివాదాలకు సంబంధించిన పిటిషన్లే ఎక్కువగా వస్తున్నాయని, వాటన్నింటినీ పరిష్కరించాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని తెలిపారు. స్వర్గీయ ఎన్టీఆర్ కరణం, మునసబు వ్యవస్థను రద్దు చేసి రైతులకు మేలు చేస్తే, తెలంగాణలో పండుగ చేసుకున్నారని, కానీ మన రాష్ట్రంలో కొందరు దానిని వ్యతిరేకించారని గుర్తుచేశారు. ఇకపై భూ వివాదాలకు తావులేకుండా పూర్తి పారదర్శకతతో రికార్డులను పక్కాగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. "తహసీల్దారు కార్యాలయంలో కాదు, గ్రామసభలు నిర్వహించి, ప్రజల మధ్యనే పాస్‌పుస్తకాలు పంపిణీ చేయాలని ఆదేశించాను. పద్ధతి ప్రకారం రీసర్వే చేయించి, రికార్డులను ట్యాంపర్ చేయడం అసాధ్యమయ్యేలా బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని వినియోగిస్తున్నాం. పాస్‌బుక్‌పై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు, మీ భూమి వివరాలన్నీ క్షణాల్లో కనిపిస్తాయి" అని వివరించారు. ఈ రాజముద్రతో కూడిన పాస్‌పుస్తకాలను రైతులకు, భూ యజమానులకు సత్వరమే అందించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

# గుజరాత్‌లో వరుస భూప్రకంపనలు.. గంటల వ్యవధిలో 12కు పైగా ప్రకంపనలు

గుజరాత్‌లోని సౌరాష్ట్ర ప్రాంతంలో గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు 12 సార్లకు పైగా భూప్రకంపనలు సంభవించడంతో రాజ్‌కోట్ జిల్లాలో భయాందోళనలు నెలకొన్నాయి. చాలామంది ఇళ్ల నుంచి బయటకు వచ్చి బహిరంగ ప్రదేశాల్లోనే ఉండిపోయారు. అయితే ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఈ ప్రకంపనల తీవ్రత రిక్టర్ స్కేలుపై 2.6 నుంచి 3.8 మధ్య నమోదయింది. పాత భవనాల్లోని కొన్ని పాఠశాలలకు అధికారులు సెలవులు ప్రకటించారు. శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల నుంచి ప్రజలు బయటకు రావాలని అధికారులు సూచించారు. గంటల వ్యవధిలోనే పలుమార్లు భూమి కంపించడంతో ప్రజలు భయపడి ఇళ్లలో నుంచి బయటకు పరుగు తీశారు. ఉప్లేటా, ధొరాజీ, జెత్‌పూం

తాలుకాల్లో ఈ ప్రకంపనలు సంభవించాయి.

గురువారం రాత్రి 8.42 గంటల ప్రాంతంలో తొలిసారి భూమి కంపించిందని రాజ్‌కోట్ జిల్లా కలెక్టర్ తెలిపారు. భూకంప కేంద్రం ఉప్లేటా పట్టణంలో ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు. భూమి పొరల్లో అప్పటికే ఉన్న చీలికల మధ్యకు నీరు చేరి ఒత్తిడి తీవ్రమైనప్పుడు ఇలా భూమి పలుమార్లు కంపిస్తుందని ఆయన వివరించారు.

# జగన్ రాయలసీమ బిడ్డ కాదు... అభివృద్ధిని అడ్డుకునే క్యాన్సర్ గడ్డ

మాజీ ముఖ్యమంత్రి జగన్ రాయలసీమ బిడ్డ కాదని, ఆ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటున్న క్యాన్సర్ గడ్డ అని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ నేత బీటెక్ రవి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తామే ఒత్తిడి తెచ్చి ఆపామని పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడాన్ని పట్టుకుని వైసీపీ నేతలు ఇప్పుడు గగ్గోలు పెట్టడం హాస్యాస్పదంగా ఉందని ఆయన విమర్శించారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వ అసమర్థత, కమీషన్ల కక్కుర్తి వల్లే రాయలసీమ ప్రాజెక్టులు కుంటుపడ్డాయని ఆరోపించారు. "తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ వేయడం వల్లే రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆగిపోయాయని అప్పటి మంత్రి హరీశ్ రావు స్వయంగా చెప్పారు. నిజంగా పక్క రాష్ట్రంపై అంత ప్రభావం ఉంటే, పోలవరం, మల్లన్న సాగర్ విషయంలో సుప్రీం కోర్టుకు ఎందుకు వెళ్లారు? అక్కడ కూడా ఒత్తిడి తెచ్చి ఆపొచ్చు కదా?" అని రవి ప్రశ్నించారు. చట్టపరమైన అనుమతులు లేకుండా, కేవలం కమీషన్ల కోసం పనులు మొదలుపెట్టి, గ్రీన్ ట్రిబ్యూనల్ ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ. 2.60 కోట్ల జరిమానా పడేలా చేసింది జగన్ ప్రభుత్వమేనని ఆయన దుయ్యబట్టారు.

**అభివృద్ధి చేసింది టీడీపీనే**

"రాయలసీమలో ఏ ప్రాజెక్టు చూసినా అది తెలుగుదేశం పార్టీ పుణ్యమే. ఎచీూా, +చీూా వంటి బృహత్తర ప్రాజెక్టులకు రూపకల్పన చేసి శ్రీకారం చుట్టింది ఎన్టీఆర్ గారు. ఆయన గండికోట, =ూ్రా వంటివి తీసుకురాకపోతే ఈ ప్రాంతం ఎడారిగా మిగిలేది. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ చంద్రబాబు నాయుడు గారు గండికోట ముంపు వాసులకు రూ. 475 కోట్ల ఆర్&ఆర్ ప్యాకేజీ ఇచ్చారు. అవుకు టన్నెల్ పనుల వద్ద స్వయంగా పడుకుని వాటిని పూర్తి చేయించి పులివెందులకు కృష్ణా జలాలు తెచ్చిన ఘనత ఆయనదే" అని రవి గుర్తుచేశారు. "పులివెందులకు నీళ్లు ఎవరి హయాంలో వచ్చాయో ఒకసారి ఆలోచించుకోవాలి. రాజశేఖర్ రెడ్డి గారు చనిపోయిన తర్వాత.. 2009 నుండి 2014 వరకు రోశయ్య గారు, కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవు. అప్పట్లో జగన్ సొంత పార్టీ పెట్టే వరకు అంతా సజావుగానే ఉంది. కానీ, అధికారంలోకి వచ్చాక జగన్ తన అసమర్థతతో రాయలసీమ ప్రాజెక్టులను గోదావరిలో కలిపారు. 1978 నుంచి ఎమ్మెల్యేలుగా ఉన్న వైఎస్ కుటుంబం, పులివెందులకు కనీసం తాగునీరు కూడా ఇవ్వలేకపోయింది" అంటూ బీటెక్ రవి ఎద్దేవా చేశారు.

**కమీషన్ల కోసమే ప్రాజెక్టుల విధ్వంసం**

పులివెందుల నుంచి వేంపల్లి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు ఉద్దేశించిన రూ. 1200 కోట్ల మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని రవి ఆరోపించారు. "పనులు చేస్తున్న మేఘా సంస్థకు బిల్లులు చెల్లించకుండా వేధించడంతో ఆ సంస్థ పనులు ఆపేసి వెళ్లిపోయింది. ఈ ప్రాజెక్టు పూర్తయి ఉంటే వేల ఎకరాలకు నీరందేది. కానీ కమీషన్లు రాని ఈ ప్రాజెక్టును జగన్ పట్టించుకోలేదు. అదే సమయంలో, ఎలాంటి అనుమతులు లేని పనులకు రూ. 950 కోట్లు చెల్లించి కమీషన్లు దండుకున్నారు," అని విమర్శించారు. కేసీ కెనాల్ నీరు రివర్స్ పారుతుందా అని అడిగిన వ్యక్తికి, పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిస్తే శ్రీశైలం జలాలు సీమకు వాడుకోవచ్చన్న లాజిక్ కూడా తెలియదని అన్నారు.

**అవినాష్ రెడ్డి తీరుపై మండిపాటు**

జిల్లా అభివృద్ధిపై సమీక్షించాల్సిన డీడీఆర్సీ సమావేశంలో, ఎంపీ అవినాష్ రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల పథకంపై డిక్లరేషన్ ఇవ్వాలని కోరడం ఆయన అవగాహనారాహిత్యానికి నిదర్శనమని రవి అన్నారు. "ఏ సమస్య ఎక్కడ మాట్లాడాలో తెలియని వ్యక్తి అవినాష్. జిల్లా మంత్రిని, కలెక్టర్‌ను నిలదీసే బదులు, మీ అన్న జగన్‌ను అసెంబ్లీకి పంపండి. అక్కడ మా ముఖ్యమంత్రి, జలవనరుల మంత్రి సమాధానం చెబుతారు," అని సవాల్ విసిరారు. ప్రజా సమస్యలపై చర్చించే ధైర్యం లేక సమావేశాన్ని బహిష్కరించి పారిపోయారని ఆరోపించారు.

**రిషికొండ ప్యాలెస్ వర్సెస్ భోగాపురం**

జగన్ ప్రాధాన్యతలు రాష్ట్ర అభివృద్ధికి కాకుండా వ్యక్తిగత సౌకర్యాలకే పరిమితమయ్యాయని రవి విమర్శించారు. "విశాఖలో తన కోసం నిర్మించుకున్న రిషికొండ ప్యాలెస్‌పై చూపిన శ్రద్ధలో 50 శాతం భోగాపురం ఎయిర్‌పోర్టుపై పెట్టినా అది ఎప్పుడో పూర్తయ్యేది. ఇప్పుడు దాని క్రెడిట్ కూడా తానే తీసుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. కేవలం రాజకీయ కక్షతో అమరావతిని నాశనం చేసి రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారు. రాబోయే 20 ఏళ్ల మద్యం ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి రాష్ట్ర పరువు తీశారు" అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టులను పూర్తి చేసి, ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తుందని, ఇచ్చిన హామీలను నెరవేర్చి తీరుతామని బీటెక్ రవి స్పష్టం చేశారు.

# గాజాలో పాక్ సైన్యం వద్దు... నమ్మకం లేని దేశాలతో పనిచేయలేం

- 2 పేజి తరువాయి

పాకిస్థాన్ సైన్యాన్ని కూడా భాగం చేయాలని వాషింగ్టన్ భావిస్తున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ ఈ మేరకు తన అధికారిక వైఖరిని వెల్లడించింది. భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాలను వెల్లడించారు. "మేము నమ్మకంగల దేశాలతోనే కలిసి పనిచేయగలం. పాకిస్థాన్‌తో మాకు అలాంటి సంబంధాలు లేవు" అని ఆయన తేల్చిచెప్పారు. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కర్–ఏ–తోయిబా, జైష్–ఏ–మహమ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలతో హమాస్‌కు సంబంధాలు బలపడుతున్నాయని ఇజ్రాయెల్ ఆందోళన వ్యక్తం చేసింది. గత మూడేళ్లుగా హమాస్ సీనియర్ కమాండర్ నజీ జహీర్ తరచూ పాకిస్థాన్‌లో పర్యటించి ఆయా సంస్థల ప్రతినిధులతో సమావేశమవుతున్నట్లు తమ వద్ద ఇంటెలిజెన్స్ సమాచారం ఉందని అజార్ పేర్కొన్నారు.

గాజాలో ఎలాంటి రాజకీయ పరిష్కారం లేదా పునర్నిర్మాణం చేపట్టాలన్నా

ముందుగా హమాస్‌ను పూర్తిగా నిర్మూలించడం తప్పనిసరి అని ఇజ్రాయెల్ గట్టిగా చెబుతోంది. హమాస్ ఉనికిలో ఉండగా శాంతి పరిరక్షణ దళాలను పంపడంలో అర్థం లేదని, హమాస్‌తో పోరాడటానికి చాలా దేశాలు సిద్ధంగా లేవని ఆయన గుర్తుచేశారు. ఈ అంశంపై ఇజ్రాయెల్ ఇంత బహిరంగంగా, అధికారికంగా స్పందించడం ఇదే మొదటిసారి.

# సంక్రాంతి అంటే కోడిపందేలే కాదు.. తెలంగాణకు ఆంధ్రా ప్రేమను పంచండి

- 2 పేజి తరువాయి

సంక్రాంతి మహోత్సవాల'ను ఆయన మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆంధ్రా పిండి వంటల స్టాళ్లను వారు పరిశీలించారు. అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... "సంక్రాంతికి తెలంగాణ సోదరసోదరీమణులను ఆహ్వానించి, వారికి గోదావరి జిల్లాల ఆతిథ్యం రుచి చూపించాలి. పీఠికాపురం సంక్రాంతి ఉత్సవాలకు చిరునామాగా నిలవాలి" అని ఆకాంక్షించారు. సంక్రాంతి అంటే కేవలం కోడిపందేలు, జూదాలు కాదని, సంస్కృతీ సంప్రదాయాల కలయిక అని అన్నారు. సరదాలను కాదనడం లేదని, కానీ పండుగ ఆ ఒక్కదానికే పరిమితం కాకూడదని సూచించారు. పిఠాపురం అభివృద్ధిపై మాట్లాడుతూ... "ఏదైనా కూలగొట్టడం తేలిక, కానీ నిర్మించడం చాలా కష్టం. ఒక కూటమిని నిర్మించి, అందరినీ ఏకతాటిపై నడపడం అంత సులభం కాదు. నేను వ్యవస్థను బలోపేతం చేయడానికే వచ్చాను" అని అన్నారు. పిఠాపురంలో చిన్న సంఘటన జరిగినా దాన్ని పెద్దది చేసి వైరల్ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "పిఠాపురంలో కాకి ఈక పడినా ఏదో జరిగిపోయిందని ప్రచారం చేస్తున్నారు. పిల్లలు కొట్టుకున్నా కులాలను అంటగడుతున్నారు. కానీ, పులివెందులలో సొంత బాబాయ్‌ని చంపినా అది వార్త కాదు" అని విమర్శించారు. భగవంతుని సంకల్పంతోనే తాను శక్తిపీఠమైన పిఠాపురంలో పోటీ చేశానని, అధికారంతో సంబంధం లేకుండా తన చివరి శ్వాస వరకు ఈ ప్రాంత ప్రజల కోసం పనిచేస్తానని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తనను బలోపేతం చేస్తే మరింతగా పనిచేసే శక్తి వస్తుందని ఆయన తెలిపారు.

### హిమాచల్ ప్రదేశ్ లో ఘోర బస్సు ప్రమాదం...

# 12 మంది మృతి

- 2 పేజి తరువాయి

సమీపంలో మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో బస్సు ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. దట్టమైన పొగమంచు కారణంగా బస్సు రోడ్డుపై నుంచి జారిపోయి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాద తీవ్రతకు బస్సు నుజ్జునుజ్జయింది. ప్రమాద సమాచారం అందిన వెంటనే స్థానికులు, పోలీసులు, ఆరోగ్య సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని నాహన్, రాజ్‌గఢ్ ఆసుపత్రులకు తరలించారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మెరుగైన చికిత్స కోసం సిమ్లాలోని ఐజీఎంసీ ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా నిలవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రమాదంపై మెజిస్టీరియల్ విచారణకు కూడా ప్రభుత్వం ఆదేశించింది.

# ఉక్రెయిన్ పై అత్యాధునిక క్షిపణి ప్రయోగించిన రష్యా...

- 2 పేజి తరువాయి

క్షిపణిని ప్రయోగించింది. దీన్ని ఈ యుద్ధంలో ప్రయోగించడం రెండోసారి అని తెలుస్తోంది. రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకారం, ఇది పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి ప్రయత్నానికి ప్రతీకారంగా చేసింది. ఒరెష్నిక్ క్షిపణి ధ్వని వేగం కంటే 10 రెట్లు (గంటకు సుమారు 13,000 కి.మీ.) వేగంగా ప్రయాణిస్తుంది. ఇది ఇంటర్మీడియట్–రేంజ్ బాలిస్టిక్ మిసైల్. అణు లేదా సాధారణ వార్‌హెడ్‌లు మోసుకెళ్లగలదు. యూరప్ మొత్తం దీని పరిధిలోకి వస్తుందని, ఇప్పటి వరకు దీన్ని అడ్డుకునే ఆయుధాలు లేవని రష్యా ప్రకటించింది. మొత్తం దాడిలో రష్యా 36 క్షిపణులు (ఇందులో ఒరెష్నిక్ ఒకటి), 242 డ్రోన్లు ప్రయోగించింది. ఉక్రెయిన్ ఎయిర్ ఫోర్స్ చాలా డ్రోన్లు, కొన్ని క్షిపణులను అడ్డుకుంది. ఈ దాడుల్లో నలుగురు మరణించారు, 22 మంది గాయపడ్డారు (ఇందులో ఒక పారామెడిక్, రెస్క్యూ వర్కర్లు కూడా). రెసిడెన్షియల్ భవనాలు, ఎనర్జీ సదుపాయాలు దెబ్బతిన్నాయి. నాటో సరిహద్దుకు సమీపంలో ఒరెష్నిక్ పడిందని... ఇది ఐరోపా భద్రతకు పెను ముప్పని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి అన్నారు.

# రికార్డు స్థాయిలో వేడెక్కిన సముద్రాలు.. చరిత్రలో ఎన్నడూ లేనంతగా పెరిగిన ఉష్ణం

- 2 పేజి తరువాయి

సంస్థలకు చెందిన 50 మందికి పైగా శాస్త్రవేత్తలు ఈ అధ్యయనంలో పాల్గొన్నారు. వారి విశ్లేషణ ప్రకారం గతేడాది సముద్రాలు గ్రహించిన ఉష్ణం ఏకంగా 23 జెట్టా జౌల్స్‌గా నమోదైంది. 2023 వరకు 37 ఏళ్ల పాటు ప్రపంచం వినియోగించిన విద్యుచ్ఛక్తితో సమానం. సముద్ర ఉపరితలం నుంచి 2,000 మీటర్ల లోతు వరకు ఉష్ణోగ్రతలు చరిత్రలో ఎన్నడూ లేనంత గరిష్ఠ స్థాయికి చేరాయని పరిశోధకులు నిర్ధారించారు. ముఖ్యంగా అట్లాంటిక్, నార్త్ పసిఫిక్, దక్షిణ మహాసముద్ర ప్రాంతాల్లో ఈ వేడి అత్యంత వేగంగా పెరిగింది. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత 2025లో మూడో అత్యధికంగా నమోదైంది. ఈ అధిక ఉష్ణోగ్రతలు భూమిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. సముద్రపు నీరు ఎక్కువగా ఆవిరై, వాతావరణంలో తేమ పెరగడానికి ఇది కారణమవుతోంది. దీని ఫలితంగా ఆగ్నేయాసియా, మెక్సికోలలో భారీ వరదలు, మధ్యప్రాచ్యంలో తీవ్ర కరవు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయని శాస్త్రవేత్తలు తెలిపారు. సముద్రాలు ఇలా వేడెక్కడం వల్ల నీరు వ్యాకోచించి సముద్ర మట్టాలు పెరుగుతాయని, తుపానులు మరింత బలపడతాయని వారు హెచ్చరించారు. భూమిపై వేడి తగ్గేంత వరకు సముద్ర ఉష్ణోగ్రతలు ఇలాగే రికార్డులు సృష్టిస్తూనే ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# జగన్ బయటకు మృదువుగా కనిపిస్తాడు కానీ..!

- 2 పేజి తరువాయి

జగన్ అనడం అతని అవివేకానికి స్పష్టమైన ఉదాహరణ అని మండిపడ్డారు. జగన్ హయాంలో గంజాయి వంటి మాదకద్రవ్యాలను ప్రోత్సహించడం వల్ల యువత శక్తిని నిర్వీర్యం చేశారని, రాష్ట్రంలోని యువకుల జీవితాలను నాశనం చేశారని ఆరోపించారు. తన పాలనలో అన్నీ మంచి పనులే చేశానని జగన్ చెప్పుకుంటున్నాడు కానీ, వాస్తవానికి తన ఉనికిని కాపాడుకోవడం కోసమే అలా అంటున్నాడని విమర్శించారు. కుప్పంలో హంద్రీ–నీవా కాలువలో కృత్రిమంగా నీరు పారించి, అది తన ఘనకార్యమని చెప్పుకున్న జగన్, అమాయకులను వాడుకుని వాళ్ల జీవితాలను నాశనం చేశాడని మంత్రి ఆరోపించారు. ఇలాంటి ఆరోపణలు రాజకీయంగా హీట్ పెంచుతాయని... అయితే, సామాన్యులు ఇవి నిజమా కాదా అనేది ఆలోచించవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తుంటే వైసీపీ దాన్ని జీర్ణించుకోలేకపోతోందని, విధ్వంసం చేయడం, అరాచకాలు సృష్టించడమే వాళ్ల సిద్ధాంతమని విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వం మాత్రం ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించాలనే తపనతో పనిచేస్తోందని చెప్పారు. జగన్ పాలనలో రాష్ట్రం కరవు కాటకాలతో సతమతమవుతుంటే, చంద్రబాబు హయాంలో సస్యశ్యామలంగా మారుతోందని తెలిపారు. అమరావతి రాజధానిని నీరుగార్చినందుకు అక్కడి గ్రామాల ప్రజలు ఇప్పటికీ జగన్ను ఛీకొడుతున్నారని వ్యాఖ్యానించారు.

# టీటీడీని అభినందించిన సీఎం చంద్రబాబు

- 2 పేజి తరువాయి

దర్శనం చేసుకున్న వారిలో 97 శాతం మంది సామాన్య భక్తులే ఉండటం ఎంతో సంతోషకరమని, ఇది అభినందనీయమని పేర్కొన్నారు. క్యూలైన్ల పర్యవేక్షణ, అన్నప్రసాదం అందించడం నుంచి భక్తులకు కల్పించిన ప్రతి సౌకర్యంలోనూ యంత్రాంగం తీసుకున్న జాగ్రత్తలు మంచి ఫలితాలను ఇచ్చాయని చంద్రబాబు కొనియాడారు. శ్రీవారి భక్తులు పూర్తి సంతృప్తి చెందేలా వైకుంఠ ఏకాదశిని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అదే సమయంలో, తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడేందుకు భక్తులు కూడా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ముస్తాఫిజుర్ ఐపీఎల్ రీ-ఎంట్రీ



**హైదరాబాద్ పెన్ పవర్:** కోల్‌కతా నైట్ రైడర్స్ నుంచి ముస్తాఫిజుర్ విడుదలైన తర్వాత, అతనిని మళ్ళీ లీగ్‌లోకి తీసుకువచ్చేందుకు బీసీసీఐ ప్రయత్నిస్తోందని సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. ఈ పుకార్లపై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (ఃఅః) అధ్యక్షుడు అమీనుల్ ఇస్లాం బుల్బుల్ స్పష్టతనిచ్చారు.

గత నెలలో జరిగిన ఐపీఎల్ వేలంలో ముస్తాఫిజుర్ రెహమాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ సుమారు రూ. 9.20 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, అనూహ్యంగా అతడిని జట్టు నుంచి విడుదల చేయడం బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు ఆగ్రహం తెప్పించింది. ఈ నిర్ణయం వెనుక బీసీసీఐ అగ్రనాయకత్వం ప్రమేయం ఉందని రావడంతో వివాదం ముదిరింది.బీసీసీఐ యూ-టర్న్ తీసుకుందా?ముస్తాఫిజుర్ విడుదల తర్వాత భారత్-బంగ్లాదేశ్ క్రికెట్ సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో, వివాదాన్ని సద్దుమణిగేలా చేయడానికి బీసీసీఐ మళ్ళీ ముస్తాఫిజుర్‌కు ఐపీఎల్ ఆఫర్ ఇచ్చిందని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. దీనిపై స్పందించిన బిసిబి అధ్యక్షుడు అమీనుల్ ఇస్లాం బుల్బుల్.. "ముస్తాఫిజుర్ పునరాగమనం గురించి బీసీసీఐ నుంచి మాకు ఎటువంటి లిఖితపూర్వక లేదా మౌఖిక సమాచారం రాలేదు. ఈ వార్తల్లో ఏమాత్రం నిజం లేదు" అని స్పష్టం చేశారు.ప్రమాదంలో క్రికెట్ సంబంధాలు: ముస్తాఫిజుర్ వ్యవహారంతో బంగ్లాదేశ్ బోర్డు కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది:బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ ప్రసారాలపై నిషేధం విధించింది.

ఫిబ్రవరిలో భారత్‌లో జరగనున్న టీ20 వరల్డ్ కప్‌కు జట్టును పంపేందుకు విముఖత వ్యక్తం చేస్తోంది.భద్రతా కారణాల దృష్ట్యా తమ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని డిమాండ్ చేస్తోంది.తమీమ్ ఇక్బాల్ సూచన: ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ స్పందించారు. కేవలం ప్రజల భావోద్వేగాలకు లోబడి నిర్ణయాలు తీసుకోవద్దని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని బోర్డుకు సూచించారు. వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీలను బహిష్కరిస్తే అది రాబోయే పదేళ్ల బంగ్లాదేశ్ క్రికెట్ భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.

# బంగ్లాదేశ్ క్రికెటర్లకు షాక్.. స్పాన్సర్‌షిప్‌కు భారత కంపెనీ గుడ్‌బై?

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, బంగ్లాదేశ్ మధ్య క్రికెట్ సంబంధాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. ఈ ప్రభావం ఇప్పుడు క్రీడాకారుల స్పాన్సర్‌షిప్‌లపై పడింది. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రముఖ భారత క్రీడా పరికరాల తయారీ సంస్థ 'ఎస్‌జీ' ) బంగ్లాదేశ్ క్రికెటర్లతో స్పాన్సర్‌షిప్ ఒప్పందాలను కొనసాగించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.ఈ వివాదానికి బీజం ఐపీఎల్‌లో పడింది. బీసీసీఐ ఆదేశాల మేరకు కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) బంగ్లా బౌలర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను జట్టు నుంచి విడుదల చేసింది. దీనికి ప్రతిస్పందనగా బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) భద్రతా కారణాలు చూపుతూ.. రాబోయే టీ20 ప్రపంచకప్‌లో తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని ఐసీసీని కోరింది.ఎస్‌జీ సంస్థ ప్రస్తుతం బంగ్లాదేశ్ కెప్టెన్ లిట్టన్ దాస్, యాసిర్ రబ్బీ, మోమినుల్ హక్ వంటి అగ్రశ్రేణి ఆటగాళ్లకు స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. ఒప్పందాల పునరుద్ధరణ ఉండదని కంపెనీ అధికారికంగా వెల్లడించనప్పటికీ, ఆటగాళ్ల ఏజెంట్లకు ఈ విషయంపై సూచనలు అందినట్లు సమాచారం. "రాబోయే రోజుల్లో ఇదే జరిగే అవకాశం కనిపిస్తోంది" అని ఓ బంగ్లా క్రికెటర్ వశ్రీవఏశీఝంఋ.అవ్ తో చెప్పినట్లు కథనాలు వెలువడ్డాయి.



# టీమిండియాకు బిగ్ షాక్..



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టుకు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. యువ సంచలనం, తెలుగు తేజం తిలక వర్మ కడుపు సంబంధిత తీవ్రమైన గాయం కారణంగా రాబోయే న్యూజిలాండ్ సిరీస్‌తో పాటు ఫిబ్రవరిలో జరగనున్న టీ20 వరల్డ్ కప్ 2026కు కూడా దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాజ్‌కోట్‌లో జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ జట్టు తరఫున ఆడుతున్న తిలక్ వర్మకు బుధవారం ఉదయం అకస్మాత్తుగా కడుపులో తీవ్రమైన నొప్పి వచ్చింది. వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వైద్యులు స్కాన్ నివేదికలను పరిశీలించిన తర్వాత తిలక్ వర్మకు అత్యవసరంగా సర్జరీ అవసరమని సూచించారు.సర్జరీ తర్వాత కోలుకోవడానికి కనీసం 3 నుంచి 4 వారాల సమయం పడుతుంది. టీ20 వరల్డ్ కప్ ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానుంది. ఈ స్వల్ప సమయంలో తిలక్ వర్మ పూర్తి ఫిట్‌నెస్ సాధించడం కష్టమని తెలుస్తోంది. దీనివల్ల తిలక్ వర్మ న్యూజిలాండ్ సిరీస్‌కు పూర్తిగా దూరమయ్యాడు.

శ్రేయస్ అయ్యర్ రీ-ఎంట్రీ..?ఓ వైపు తిలక్ వర్మ గాయం ఆందోళన కలిగిస్తుంటే.. మరోవైపు శ్రేయస్ అయ్యర్ పూర్తి ఫిట్‌నెస్‌తో తిరిగి రావడం టీమిండియాకు ఊరటనిచ్చే అంశం. గతేడాది గాయపడిన శ్రేయస్ అయ్యర్.. ఇప్పుడు విజయ్ హజారే ట్రోఫీలో ముంబై తరఫున ఆడి తన ఫామ్‌ను నిరూపించుకున్నాడు. తిలక్ వర్మ అందుబాటులో లేకపోతే అతని స్థానంలో శ్రేయస్ అయ్యర్‌ను టీ20 జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది.



మింట్ గ్రీన్ పవర్ లుక్‌లో ఈషా గుప్తా స్టన్స్, అభిమానులు దీనిని బాస్-లేడీ వైబ్స్ అని పిలుస్తారు

# బన్నీతో సినిమా..స్టార్ డైరెక్టర్‌కు టఫ్ టాస్కే!



పుష్ప సినిమాతో బన్నీ పాన్ ఇండియా స్టార్‌ల జాబితాలో చేరిపోయాడు. ప్రభాస్ తరువాత ఈ స్థాయిలో బాక్సాఫీస్‌ని ఎన్టీఆర్, రామ్ చరణ్, మహేష్‌బాబు ప్రభావితం చేస్తారని అంతా ఊహించారు. కానీ వారిని వెనక్కి నెట్టి -పుష్ప 2-తో అసాధ్యం అన్న రికార్డుని సుసాధ్యం చేసి చూపించాడు. -పుష్ప 2- వరల్డ్ వైడ్‌గా వైల్డ్ ఫైర్‌ని చూపించి రూ.1600 కోట్లకు పైనే రాబట్టడంతో ప్రభాస్ తరువాత ఆ ఘనత సాధించిన సౌత్ స్టార్‌గా రికార్డు సొంతం చేసుకున్నాడు. పాన్ ఇండియా వైడ్‌గా -పుష్ప 2- బన్నీ చేసిన హంగామా అంతా ఇంత కాదు. దీంతో ఆయన తదుపరి సినిమాపై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి.-పుష్ప 2- వంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తరువాత అల్లు అర్జున్ పాన్ వరల్డ్ స్థాయి మూవీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీతో బన్నీ తన 22వ ప్రాజెక్ట్‌ని ఇటీవలే మొదలు పెట్టాడు. -ూూ22శూ6- అనే వర్కింగ్ టైటిల్‌తో దీన్ని రూపొందిస్తున్నారు. హాలీవుడ్ సూపర్ హీరో తరహాలో సాగే ఈ మూవీకి హాలీవుడ్ టెక్నీషియన్స్ వర్క్ చేస్తున్నారు. బన్నీ సినిమాల్లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ మూవీని దర్శకుడు అట్లీ ఓ విజువల్ వండర్‌గా తెరపైకి తీసుకొస్తున్నారు.ఇదిలా ఉంటే దీని తరువాత బన్నీ ఎవరితో సినిమా చేయబోతున్నాడు అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలోనే పలువురు స్టార్ డైరెక్టర్ల పేర్లు వినిపించాయి. ఫైనల్‌గా లోకేష్ కనగరాజ్‌తో చేయబోతున్నాడని తెలుస్తోంది. మానగరం, ఖైదీ వంటి రియలిస్టిక్ సినిమాలతో దర్శకుడిగా లోకేష్ ప్రత్యేకతను చాటుకున్నాడు. ఆ తరువాత దళపతి విజయ్‌తో చేసిన -మాస్టర్- కొంత వరకు ఫరవాలేదు అనిపించినా -లియో- మాత్రం పూర్తిగా నిరాశపరిచింది. .

**ఇక -విక్రమ్- కమల్ కెరీర్ ని మళ్లీ ట్రాక్‌లోకి తీసుకొచ్చింది.**

అయితే సూపర్ స్టార్ రజనీకాంత్‌తో చేసిన -కూలీ- డిజాస్టర్ కావడంతో లోకేష్ పై తీవ్ర విమర్శలొచ్చాయి. దీంతో తన కెరీర్ ప్రశ్నార్థకంలో పడింది. ఇలాంటి సమయంలో అల్లు అర్జున్ - లోకేష్ కనగరాజ్‌కు చేయూతనిస్తున్నాడని, తనతో భారీ పాన్ ఇండియా మూవీకి శ్రీకారం చుడుతున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుందని, షూటింగ్ కూడా వెంటనే మొదలవుతుందని ఇన్ సైడ్ టాక్. ఇదే నిజమైతే లోకేష్ కనగరాజ్ కెరీర్‌లోనే ఇది అతిపెద్ద ప్రాజెక్ట్‌గా నిలవనుంది.కష్టకాలంలో లోకేష్‌కు బన్నీ ఈ ప్రాజెక్ట్‌తో అండగా నిలిచే అవకాశం ఉందని వార్తలు షికారు చేస్తున్న నేపథ్యంలో నెట్టింట ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తే లోకేష్ కనగరాజ్‌కు ఈ ప్రాజెక్ట్ టఫ్ టాస్కేనని అయితే దాన్ని కరెక్ట్‌గా యూజ్ చేసుకుని అల్లు అర్జున్ ప్యాషన్, క్యారెక్టర్ కోసం శ్రమించే తత్వాన్ని దృష్టిలో పెట్టుకుని లోకేష్ బలమైన కథని ఎంచుకుంటే మంచిదని, ఇప్పటి వరకు చేసిన తప్పులని మళ్లీ పునరావృతం చేయకుండా ఓ బ్లాక్‌బస్టర్ మూవీని అందించి బన్నీ నమ్మకాన్ని నిజం చేయాలని అంతా కోరుకుంటున్నారు. -పుష్ప 2- తరువాత ఐకాన్ స్టార్ తన పంథా మార్చుకున్నాడు. ప్రతీదీ హైలో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నాడు.



స్లీక్ బ్లాక్‌లో రిధిమా పండిట్ స్టన్స్

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com